www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

గురువారం
11-06-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 157

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 7

## విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలి

- గుమ్మడిదల పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ
- స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది బ్యారెక్ పరిశీలన
- ప్రతి రికార్డును సిసిటిఎన్ఎస్ నందు అప్‌డేట్ చేయాలి
- పోలీసు స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



3

# ఖరీదైన భవనాలను కమ్ముతున్న కాలుష్యం!




5

### కోట్లు వెచ్చించి కొన్న భవనాలకు రంగులద్దుతున్న దుమ్ము

- కాంక్రిట్ ప్లాంట్లతో కాస్లీ ఏరియాకు కష్టాలు
- తెల్లాపూర్ డివిజన్ పరిధిలో విచ్చలవిడిగా ఆర్ఎంసి ప్లాంట్లు
- కాలుష్య నియంత్రణ నిబంధనలు గాలికొదిలేశారా..?
- ప్రజల ఆరోగ్యంతో చెలగాటం..
- సిమెంట్ కణాలతో ప్రజల అవస్థలు..
- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

తెలంగాణలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో తెల్లాపూర్ ఒకటి. హైదరాబాద్ నగర శివారులో ఉన్న ఈ ప్రాంతం నేడు విల్లాలు, హైరైజ్ అపార్ట్‌మెంట్లు, లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీలకు కేంద్రంగా మారింది. తెల్లాపూర్‌లో ఇల్లు లేదా విల్లా ఉందంటేనే ఒక ప్రత్యేక గుర్తింపుగా భావించే పరిస్థితి నెలకొంది. ఇక్కడ స్థలం లేదా ఫ్లాట్ కొనుగోలు చేయాలంటే కోట్ల రూపాయలు వెచ్చించాల్సి వస్తోంది. అయితే కోట్ల రూపాయలు పెట్టి సొంతింటి కలను నెరవేర్చుకున్న ప్రజలు ఇప్పుడు దుమ్ము, కాలుష్యం, ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న పరిస్థితి కనిపిస్తోంది.

రామచంద్రాపురం, జూన్ 10 (సిరి న్యూస్)

## అభిమానుల ప్రేమానురాగాల్లో తడిసి ముద్దైన కంఠారెడ్డి!

### అంబరాన్నంటిన తిరుపతి రెడ్డి జన్మదిన సంబరాలు

**మెదక్ బీఆర్ఎస్ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం**

- పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం, కేక్ కటింగ్‌తో కోలాహలం
- నిజాంపేట రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు
- కంఠారెడ్డికి సర్వమత ఆశీర్వాదాలు
- ఏడుపాయలకు భారీ బైక్, కార్ల ర్యాలీగా కదిలిన గులాబీ దండు
- నియోజకవర్గ నలుమూలల నుంచి వెల్లువెత్తిన ఎల్లలు లేని అభిమానం
- స్వచ్ఛందంగా.. సొంత ఖర్చులతో తరలివచ్చిన వేలాది మంది అభిమానులు
- 'నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు కాపాడుకుంటా..'
- తిరుపతిరెడ్డి ఉద్వేగభరిత ప్రసంగం



6

## ప్రభుత్వ భూమిపై కన్నేసిన కబ్జాదారులు?



- కిష్టారెడ్డిపేటలో సర్వే నంబర్ 164పై ఆక్రమణ యత్నాల ఆరోపణలు
- ప్రభుత్వ భూమిని కాపాడాలని కలెక్టర్‌కు ఫిర్యాదు



2


రామచంద్రపురం (అమీన్‌పూర్), జూన్ 10 (సిరి న్యూస్): అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేట గ్రామంలో ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్ను పడిందన్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వానికి చెందిన సర్వే నంబర్ 164 భూమిని ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, ఇందుకోసం సర్వే నంబర్ 147కు సంబంధించిన పత్రాలను ఆధారంగా చూపుతూ హక్కులు చెలాయించే యత్నాలు చేస్తున్నారంటూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.




# ప్రభుత్వ భూమిపై కన్నేసిన కబ్జాదారులు?



**▪ కిష్టారెడ్డిపేటలో సర్వే నంబర్ 164పై ఆక్రమణ యత్నాల ఆరోపణలు • ప్రభుత్వ భూమిని కాపాడాలని కలెక్టర్‌కు ఫిర్యాదు**




రామచంద్రపురం (అమీన్‌పూర్), జూన్ 10 (సిరి న్యూస్): అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేట గ్రామంలో ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్ను పడిందన్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వానికి చెందిన సర్వే నంబర్ 164 భూమిని ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, ఇందుకోసం సర్వే నంబర్ 147కు సంబంధించిన పత్రాలను ఆధారంగా చూపుతూ హక్కులు చెలాయించే యత్నాలు చేస్తున్నారంటూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో రెవెన్యూ అధికారులు నిర్వహించిన సర్వేలో సర్వే నంబర్లు 147, 164లకు సంబంధించిన హద్దులు స్పష్టంగా నిర్ధారించారు. అయినప్పటికీ, ఆ సర్వే వివరాలను పట్టించుకోకుండా ప్రభుత్వ భూమిగా నమోదైన సర్వే నంబర్ 164పై కొందరు వ్యక్తులు హక్కులు కల్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన సమయంలోనే భూములపై అక్రమ హక్కుల ప్రయత్నాలు జరగడం ఆందోళన కలిగిస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ వ్యవహారంపై వెంటనే విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి రక్షించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. అలాగే, ఈ భూమిపై ఎలాంటి అక్రమ నిర్మాణాలు లేదా ఆక్రమణలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఫిర్యాదు ప్రతులను ఆర్డీవో, తహసీల్దార్‌తో పాటు సంబంధిత రెవెన్యూ అధికారులకు కూడా అందజేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో అధికారులు ఎలా స్పందిస్తారనే అంశంపై ఇప్పుడు స్థానిక ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఈ ఫిర్యాదుపై అధికారుల చర్యలు ఎలా ఉంటాయనేది వేచి చూడాల్సి ఉంది.



తేదీ: 08-06-2026

TO:

గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారు,
సంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

**విషయం: అమీన్‌పూర్ మండలం, కిష్టారెడ్డిపేట గ్రామంలోని ప్రభుత్వ భూమి (Sy. No. 164) కబ్జాను అడ్డుకోవడం గురించి - వినతి.**

**గౌరవనీయులైన కలెక్టర్ గారికి,**

అమీన్‌పూర్ మండలం, కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 164 (Sy. No. 164) లో గల విలువైన ప్రభుత్వ భూమి ప్రస్తుతం అక్రమ కబ్జాకు గురవుతోంది.

కొందరు స్వార్థపరులు పక్కనే ఉన్న సర్వే నెంబర్ 147 (Sy. No. 147) కి సంబంధించిన పత్రాలను చూపిస్తూ, ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వ భూమి అయిన 164 లోకి చొరబడి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. కావున తాము స్పందించి రెవెన్యూ అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన జరిపించి, సర్వే నెంబర్ 147 మరియు 164 ల సరిహద్దులను ఖరారు చేయాల్సిందిగా కోరుతున్నాము. ప్రభుత్వ భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేసి, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాల్సిందిగా ప్రార్థన.

**ధన్యవాదాలతో,**

నకలు (Copy to):
ఆర్డీఓ (RDO) సంగారెడ్డి,
తహశీల్దార్ (MRO) అమీన్‌పూర్.

ఇట్లు,
సంతోష్ రెడ్డి
సంతకం:
ఫోన్ నెంబర్: 9177791085[illegible]

కలెక్టర్ కార్యాలయము 08 JUN 2026 సంగారెడ్డి జిల్లా
09 JUN 2026



**గుమ్మడిదల, జూన్ 10( సిరి న్యూస్):** విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని, తమకు కేటాయించిన విధులను పూర్తి భాద్యతగా నిర్వర్తించాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. గుమ్మడిదల పోలీసు స్టేషన్‌ను జిల్లా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిసరాలు, సిబ్బంది బ్యారెక్స్ పరిశుభ్రతను పరిశీలించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించగలమని, అందుకు సిబ్బంది ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు.

# విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలి

- **గుమ్మడిదల పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**
- **స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది బ్యారెక్ పరిశీలన**
- **ప్రతి రికార్డును సిసిటిఎన్ఎస్ నందు అప్‌డేట్ చేయాలి**
- **పోలీసు స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడాలి**
- **జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక ఉండాలన్నారు. నిర్ణీత గడువులోగా ప్రతి రికార్డ్ ను సిసిటిఎన్ఎస్ నందు అప్లోడ్ చేయాలని ఎస్.హెచ్.ఓ కు సూచించారు. తరచూ వాహనాల తనిఖీలు, నాకాబందీ వంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి అనుమానిత వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచాలని సూచించారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, అనుమానిత వ్యక్తుల వివరాలు తెలుసుకొని ఉండాలని, పగలు-రాత్రి బీట్‌లలో క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ ఆన్‌లైన్ రికార్డుల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల నేరాలు, సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్‌హెచ్‌ఓ కు సూచించడం జరిగింది. ఈ తనిఖీలో పటాన్చెర్వు డిఎస్పీ ప్రభాకర్, జిన్నారం సిఐ రమణ రెడ్డి, గుమ్మడిదల ఎస్‌హెచ్‌వో లక్ష్మీకాంత్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలి

విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని, తమకు కేటాయించిన విధులను పూర్తి భాద్యతగా నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సిబ్బందికి సూచించారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యలను ఓపికగా విని సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగతంగా గానీ ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

### ★ఎయిర్‌పోర్టు ప్రధాన ద్వారం ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్పీ★

ఈ నెల 13న దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో నిర్వహించనున్న పాసింగ్ అవుట్ పరేడ్ ఏర్పాట్ల నేపథ్యంలో జిల్లా ఎస్పీ గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నారం వద్ద ఉన్న ఎయిర్‌పోర్టు ప్రధాన ద్వారం ప్రాంతాన్ని పరిశీలించారు.

పాసింగ్ అవుట్ పరేడ్‌కు హాజరయ్యే అతిథులు, శిక్షణ పొందిన క్యాడెట్ల కుటుంబ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన భద్రతా, ట్రాఫిక్ ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రధాన రహదారిపై ట్రాఫిక్ అంతరాయాలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.





## తూప్రాన్ ఆర్డిఓగా బాధ్యతలు
# స్వీకరించిన బావయ్య



**తూప్రాన్ జూన్ 10 సిరి న్యూస్** తూప్రాన్ రెవిన్యూ డివిజనల్ అధికారి ఆర్ డి ఓ గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన బావయ్య ఇక్కడ పనిచేసిన ఆర్ డి ఓ జయ చంద్రారెడ్డి ని ఎలక్షన్ కమిషన్ డిప్యూటీ కలెక్టర్ గా బదిలీ చేస్తూ ఈనెల 8 వ తేదీన ప్రభుత్వ కార్యదర్శి లోకేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు నిజామాబాద్ జిల్లాలో పనిచేసిన బావయ్యను ప్రభుత్వం తూప్రాన్ ఆర్ డి ఓ గా బదిలీ చేశారు ఆర్ డి ఓ బావయ్య మాట్లాడుతూ రెవిన్యూ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలకు రెవిన్యూ పరంగా అన్ని విధాల సమస్యలను చట్టపరంగా సహాయ సహకారాలు అందించడంలో ఇలాంటి లోటు పాటు లేకుండా చూస్తానని తెలిపారు



# ప్రభుత్వ బడి చదువులమ్మ గుడి

- ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సకల సౌకర్యాలు
- ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం
- నాణ్యమైన విద్యతో ఉత్తమ ఫలితాల దిశగా ప్రభుత్వ పాఠశాలల అడుగులు




**గుమ్మడిదల, జూన్ 9 (సిరి న్యూస్):** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న తల్లిదండ్రులు ఎక్కువగా ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. మారుమూల గ్రామాలకు సైతం ప్రైవేట్ విద్యాసంస్థలు రవాణా సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలలపై కొంతమంది తల్లిదండ్రుల్లో నెలకొన్న అపోహలు, అనుమానాలను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ విద్యాసంస్థలు తమ ప్రచారాన్ని మరింత విస్తరిస్తున్నాయి. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా అభివృద్ధి చెందుతున్నాయి. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఆధునిక విద్యా విధానాలు అందుబాటులో ఉన్నాయి.

ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యాస స్థాయిని గుర్తించి వారికి సులభంగా అర్థమయ్యే విధంగా బోధన అందిస్తున్నారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపితే ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా లేదా అంతకంటే మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉందని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.

## ఉచిత పాఠ్యపుస్తకాలు

తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గింపు ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి సంవత్సరం వేల రూపాయలు ఖర్చు చేసి పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు కొనుగోలు చేయాల్సి వస్తోంది. అయితే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలతో పాటు నోటు పుస్తకాలను కూడా అందజేస్తోంది. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందుగానే అన్ని పాఠ్యపుస్తకాలను పాఠశాలలకు పంపిణీ చేసి, పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజునే విద్యార్థులకు అందించేలా చర్యలు చేపట్టింది. దీనివల్ల తల్లిదండ్రులపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతోంది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ సౌకర్యం ఎంతో ఉపయుక్తంగా మారుతోంది.

## కడుపునిండా మధ్యాహ్న భోజనం

ఆరోగ్యవంతమైన విద్యార్థుల లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సన్నబియ్యంతో నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారు. పోషకాహారం లోపించకుండా వారానికి రెండుసార్లు కోడిగుడ్లు, అరటి పండ్లు పంపిణీ చేస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు ఈ పథకం ఎంతో మేలు చేస్తోంది. ఈ విద్యా సంవత్సరం నుంచి సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కూడా అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. విద్యార్థులు ఉదయం ఆకలితో పాఠశాలకు రాకుండా పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది.

## రెండు జతల యూనిఫాంలు

విద్యార్థులలో సమానత్వానికి ప్రాధాన్యం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రతి సంవత్సరం రెండు జతల యూనిఫాంలను ఉచితంగా అందజేస్తున్నారు. విద్యార్థుల మధ్య ఆర్థిక అసమానతలు కనిపించకుండా అందరికీ ఒకే రకమైన దుస్తులను అందించడం ద్వారా సమానత్వ భావనను పెంపొందిస్తున్నారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులందరికీ వారి కొలతలకు అనుగుణంగా యూనిఫాంలను తయారు చేసి పంపిణీ చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఈ విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నారు.



## ఇంగ్లీష్ మాధ్యమం, కంప్యూటర్ విద్యతో ఆధునిక బోధన

కాలానుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మాధ్యమ బోధనను ప్రవేశపెట్టారు. అదేవిధంగా కంప్యూటర్ విద్య, డిజిటల్ లెర్నింగ్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేలా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. డిజిటల్ తరగతి గదులు, ప్రొజెక్టర్లు, స్మార్ట్ బోధన పద్ధతుల ద్వారా విద్యార్థుల్లో అభ్యాస సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నారు. ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక చర్యలు ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో అదనపు బోధన అందిస్తూ విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం కల్పిస్తున్నారు. ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు స్నాక్స్‌ను కూడా ఉచితంగా అందిస్తున్నారు.

విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు అత్యుత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలలను ప్రభుత్వం ప్రత్యేకంగా అభినందిస్తోంది. పదో తరగతిలో జీపీఏ-10 సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానిస్తూ ఇతరులకు స్ఫూర్తిగా నిలిపే కార్యక్రమాలు నిర్వహిస్తోంది.



## మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా కొత్త తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నారు. పరిశుభ్రమైన మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం, మూత్రశాలలు, విద్యుత్ సౌకర్యాలు వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నారు.

ఉపాధ్యాయులకు తరచూ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆధునిక బోధన పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నారు. దీంతో విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య అందించే అవకాశం కలుగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన బోధన, సంక్షేమ పథకాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందవచ్చని పేర్కొంటున్నారు.






# ఖరీదైన భవనాలను కమ్ముతున్న కాలుష్యం!

## కోట్లు వెచ్చించి కొన్న భవనాలకు రంగులద్దుతున్న దుమ్ము

- కాంక్రిట్ ప్లాంట్లతో కాస్లీ ఏరియాకు కష్టాలు
- తెల్లాపూర్ డివిజన్ పరిధిలో విచ్చల విడిగా ఆర్ఎంసి ప్లాంట్లు
- కాలుష్య నియంత్రణ నిబంధనలు గాలికొదిలేశారా..?
- ప్రజల ఆరోగ్యంతో చెలగాటం..
- సిమెంట్ కణాలతో ప్రజల అవస్థలు..
- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

**రామచంద్రాపురం, జూన్ 10 (సిరి న్యూస్): తెలంగాణలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో తెల్లాపూర్ ఒకటి. హైదరాబాద్ నగర శివారులో ఉన్న ఈ ప్రాంతం నేడు విల్లాలు, హైరైజ్ అపార్ట్మెంట్లు, లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీలకు కేంద్రంగా మారింది. తెల్లాపూర్‌లో ఇల్లు లేదా విల్లా ఉందంటేనే ఒక ప్రత్యేక గుర్తింపుగా భావించే పరిస్థితి నెలకొంది. ఇక్కడ స్థలం లేదా ఫ్లాట్ కొనుగోలు చేయాలంటే కోట్ల రూపాయలు వెచ్చించాల్సి వస్తోంది. అయితే కోట్ల రూపాయలు పెట్టి సొంతింటి కలను నెరవేర్చుకున్న ప్రజలు ఇప్పుడు దుమ్ము, కాలుష్యం, ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న పరిస్థితి కనిపిస్తోంది.**

### ఫిర్యాదు చేసినా పట్టింపులేదు



ఈ సమస్యలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెల్లాపూర్ పరిధిలో ప్రస్తుతం ఎన్ని ఆర్ఎంసి ప్లాంట్లు పనిచేస్తున్నాయి, వాటిలో ఎన్ని ప్లాంట్లకు చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయి, కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు ఎంతవరకు అమలు చేస్తున్నాయనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా కాలుష్య నియంత్రణ మండలి, మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్లాంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ అక్రమంగా నిర్వహిస్తున్న ఆర్ఎంసి ప్లాంట్లపై సమగ్ర దర్యాప్తు చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఒకప్పుడు ప్రశాంత వాతావరణానికి పేరుగాంచిన తెల్లాపూర్‌లో ప్రస్తుతం రెడీ మిక్స్ కాంక్రీట్ (ఆర్ఎంసి) ప్లాంట్ల కార్యకలాపాలు స్థానికులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. తెల్లాపూర్ డివిజన్ పరిధిలో కొన్ని ఆర్ఎంసి ప్లాంట్లు కాలుష్య నియంత్రణ నిబంధనలను పక్కనపెట్టి కార్యకలాపాలు సాగిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాలుష్య నియంత్రణ చర్యలు సక్రమంగా చేపట్టకపోవడంతో గాలిలో ఎగిరే సిమెంట్ కణాలు, దుమ్ము కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు వాపోతున్నారు. అదే విధంగా కాంక్రీట్ మిక్సర్ వాహనాల నుంచి రోడ్లపై పడుతున్న కాంక్రీట్ కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో మిగిలి పోయిన కాంక్రీట్‌ను రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో పడేయడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతోందని ఆరోపిస్తున్నారు. రోడ్లపై పేరుకుపోతున్న కాంక్రీట్ అవశేషాల కారణంగా ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని స్థానికులు చెబుతున్నారు.







# అభిమానుల ప్రేమానురాగాల్లో తడిసి ముద్దైన కంఠారెడ్డి!

## మెదక్ బీఆర్ఎస్ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం ■ అంబరాన్నంటిన తిరుపతి రెడ్డి జన్మదిన సంబరాలు

- పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం, కేక్ కటింగ్‌తో కోలాహలం
- నిజాంపేట రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు
- కంఠారెడ్డికి సర్వమత ఆశీర్వాదాలు
- ఏడుపాయలకు భారీ బైక్, కార్ల ర్యాలీగా కదిలిన గులాబీ దండు
- నియోజకవర్గ నలుమూలల నుంచి వెల్లువెత్తిన ఎల్లలు లేని అభిమానం
- స్వచ్ఛందంగా.. సొంత ఖర్చులతో తరలివచ్చిన వేలాది మంది అభిమానులు
- 'నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు కాపాడుకుంటా..'
- తిరుపతిరెడ్డి ఉద్వేగభరిత ప్రసంగం

**మెదక్, జూన్ 10 (సిరి న్యూస్):** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంఠరెడ్డి తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి. నియోజకవర్గ నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన అభిమానుల ప్రేమానురాగాల్లో ఆయన తడిసిముద్దయ్యారు. నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తమ సొంత ఖర్చులతో పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహించడం మెదక్ బీఆర్ఎస్ శ్రేణుల్లో సరికొత్త ఊపును, ఉత్సాహాన్ని నింపింది.

### పార్టీ కార్యాలయంలో సందడి..


మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువత, పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం విశేషంగా నిలిచింది. అనంతరం అభిమానుల మధ్య కంఠరెడ్డి కేక్ కట్ చేయగా, పలువురు నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజాసేవలో ఉంటూ, పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఆయన యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని నాయకులు కొనియాడారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండే కంఠరెడ్డి మార్గదర్శకత్వంలో పనిచేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

### నిజాంపేటలో ప్రత్యేక పూజలు.. ఏడుపాయలకు భారీ ర్యాలీ...

నిజాంపేట మండలంలోనూ జన్మదిన సంబరాలు అట్టహాసంగా సాగాయి. స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయంలో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కంఠరెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల పేరిట ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల కోసం మండలంలోని అన్ని గ్రామాల నుంచి సుమారు 450 మందికి పైగా కార్యకర్తలు తరలివచ్చారు. పూజా కార్యక్రమాల అనంతరం సుమారు 35 కార్లు, భారీ బైక్ ర్యాలీతో నిజాంపేట నుంచి ఏడుపాయలకు గులాబీ శ్రేణులు బయలుదేరారు.

### ఎల్లలు లేని అభిమానం..

కంఠరెడ్డి తిరుపతి రెడ్డిపై కార్యకర్తలు ఎల్లలు లేని అభిమానాన్ని చాటుకున్నారు. ప్రతి మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు తమ సొంత డబ్బులు ఖర్చు చేసుకుని మరీ ఈ వేడుకలకు తరలిరావడం ఆయనపై ఉన్న ప్రజాదరణకు అద్దం పడుతోంది. ఒకవైపు సామాజిక సేవా కార్యక్రమాలు, మరోవైపు భారీ ర్యాలీలతో మెదక్ నియోజకవర్గంలో తిరుపతి రెడ్డి జన్మదినోత్సవం బీఆర్ఎస్ పార్టీకి కొత్త జోష్ తీసుకొచ్చింది.



### నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు కాపాడుకుంటా..

తన జన్మదిన వేడుకల సందర్భంగా నియోజకవర్గంలోని హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలు, గురువులు కంఠరెడ్డి తిరుపతి రెడ్డిని కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి, సర్వమత ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఆయన అత్యంత ఉద్వేగభరితంగా ప్రసంగించారు. 'నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు ఈ నియోజకవర్గ ప్రజలను, నన్ను నమ్ముకున్న నా గులాబీ సైన్యాన్ని, బీఆర్ఎస్ పార్టీని నా కంటికి రెప్పలా కాపాడుకుంటా' అంటూ కంఠరెడ్డి చేసిన భావోద్వేగ ప్రకటనకు సభకు వచ్చిన జనసందోహం నుంచి చప్పట్లు, ఈలలతో భారీ స్పందన లభించింది. ఏ కష్టం వచ్చినా తానెప్పుడూ కార్యకర్తలకు వెన్నంటి ఉంటానని, ఈ ఎల్లలు లేని అభిమానానికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు.







మెదక్ బీఆర్ఎస్ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం



## అంబరాన్నంటిన
# తిరుపతి రెడ్డి జన్మదిన సంబరాలు

- నిజాంపేట రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు.. కంఠారెడ్డికి సర్వమత ఆశీర్వాదాలు
- ఏడుపాయలకు భారీ బైక్, కార్ల ర్యాలీగా కదిలిన గులాబీ దండు
- నియోజకవర్గ నలుమూలల నుంచి వెల్లువెత్తిన ఎల్లలు లేని అభిమానం
- స్వచ్ఛందంగా.. సొంత ఖర్చులతో తరలివచ్చిన వేలాది మంది అభిమానులు







పార్టీ ఆఫీస్‌లో రక్తదాన శిబిరం, కేక్ కటింగ్‌తో కోలాహలం







